# కేరళ వరద బాధితులను ఆదుకుందాం

## ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ విరాళాల సేకరణ

విశాలాంధ్ర – విశాఖ: కేరళ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం తక్షణమే ఆర్థిక సహాయం చేయాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాల్లో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో నాయకులు కె.అచ్యుత్, వై.రాంబాబు, యు.నాగరాజు, ఎన్.శ్రీను, కార్యకర్తలు కేరళలోని వయనాడ్ జిల్లాలో జరిగిన వరదల కారణంగా మృతి చెందిన వారికి నివాళి అర్పిస్తూ నష్టపోయిన వారికి ఆర్థిక సహాయంగా ప్రజల నుంచి విరాళాల సేకరించారు. మరో నాలుగు రోజులపాటు ప్రజల నుంచి విరాళాలు అభ్యర్థిస్తామని తెలిపారు. ఈ నిధిని విశాఖ జిల్లా కలెక్టరు ద్వారా వయనాడ్ జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని చెప్పారు.

# హైవేకి వెళ్లే మెట్లు మార్గంలో పిచ్చి మొక్కలు

## పట్టించుకోని హైవే సిబ్బంది

విశాలాంధ్ర – ఆనందపురం: వేములవలస జంక్షన్ నుండి హైవే రోడ్డుకు వెళ్లే మెట్ల మార్గంలో ప్రయాణికులకు పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. గత కొన్ని రోజుల నుండి మొక్కలు పెరిగి కాలిబాట మెట్ల మార్గం గుండా తీవ్రంగా ఉన్నప్పటికీ పంచాయతీ అధికారులు కానీ, హైవే సిబ్బంది గాని పట్టించుకోవడంలేదని ప్రయాణికులు వాపోతున్నారు. అలాగే రాత్రివేళ మెట్ల మార్గం గుండా వెళ్లాలంటే చాలా చిమ్మ చీకటితో భయంగా ఉందని కనీసం ఈ రహదారిలో విద్యుత్ దీపాల కూడా లేవని వెంటనే ఏర్పాటు చేయాలని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టిపెట్టి సమస్య పరిష్కారం చేయాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే విశాఖ వెళ్లే రహదారిలో మెట్ల మార్గం వద్ద ఒక బస్సు షెల్టర్, ఆర్టీసీ బస్సు సమయం వేళలు ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు వాహనదారులకు కొంతమేర ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు.

# చీరకట్టు భారత సాంప్రదాయం

## హోం మంత్రి అనిత

విశాలాంధ్ర – విశాఖ సిటీ: చీర కట్టడం భారత సాంప్రదాయం అని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులో నిర్వహించిన హ్యాండ్లూమ్ శారీ వాక్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయ వస్త్రధారణలో చీర కట్టు ప్రత్యేకమైనది అన్నారు. భారతదేశం అంటే గుర్తుకు వచ్చేది చీరకట్టు మాత్రమే అన్నారు. చీర కట్టు మహిళలకు ఎంతో గౌరవాన్ని తెచ్చి పెడుతోందన్నారు. అటువంటి చీరలు నేసే చేనేత కార్మికులకు అండగా నిలబడతాం అన్నారు. చీరలో అమ్మతనం, హుందాతనం ఉంటుందన్నారు. భావి తరాలు ఈ సాంప్రదాయాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. చీర నేసేటప్పుడు చేనేత కార్మికులు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటారన్నారు. ఆ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చీర నేయటానికి సుమారు 20 రోజులు పడుతుందని, అటువంటి సమయాల్లో వర్షాలు కురిస్తే ఎంతో కష్టమన్నారు. అటువంటి కార్మికులను కాపాడుకోవాలన్నారు. ఇటువంటి ప్రత్యేకమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

## సంచార జాతులు సంఘం జిల్లా అధ్యక్షునిగా రాజు గౌడ

విశాలాంధ్ర – విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచార జాతుల సంఘం విశాఖ జిల్లా అధ్యక్షునిగా రాజు గౌడ్ యాత నియమితులయ్యారు. నియామక పత్రం అందుకున్న సందర్భంగా సంచారజాతుల సంఘం సభ్యులు ఈరోజు ఘనంగా అభినందించడం జరిగింది. గత అనేక సంవత్సరాలుగా గల 32 కులాలు మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ సంచార జాతుల కోసం ఉత్తరాంధ్ర ప్రాంతంలో గల యాత కులం కోసం అనేక పోరాటాలు చేస్తూ ఈ కులాలకు ఎస్టీ రిజర్వేషన్ కొరకు కూడా అనేక పోరాటాలు చేస్తూ వీరందరికీ అట్రాసిటీ యాక్టు కూడా అమలు చేయాలని పోరాటాలు చేశారు. అనేక సందర్భాల్లో ప్రభుత్వానికి ప్రభుత్వ పెద్దలకు విన్నవిస్తూ విజ్ఞప్తి చేస్తూ పోరాటాలు చేస్తున్న రాజు గౌడ్ యాతకు విశాఖ జిల్లా అధ్యక్షునిగా నియమించబడడం పట్ల 32 కులాలకు సంబంధించిన అత్యంత వెనుకబడిన బీసీ కులాలు అందరు నాయకులు కూడా అభినందనలు తెలుపుతూ హర్షం వెలిబుచ్చారు. కార్యక్రమంలో నాయుడు, గెద్దాడ రమేష్, బొంతు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# అవయవ తొలగింపు రహిత అవగాహనకై వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియా వాకథాన్

విశాలాంధ్ర – విశాఖపట్నం: జాతీయ వాస్కులర్ డే సందర్భంగా అవయవ తొలగింపు నివారణ, రక్త నాళ (వాస్కులర్) ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించటం కోసం వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియా (విఎస్ఐ) విశాఖపట్నం లో వాకథాన్‌ను నిర్వహించింది. ఈ వాకథాన్‌లో 500 మందికి పైగా నగరవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పామ్ బీచ్ హోటల్, బీచ్ రోడ్ వద్ద ఈ వాక్ జరిగింది. నగర పోలీస్ కమీషనర్ శంక బ్రత బాగ్చి ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించటంతోపాటుగా అవయవ తొలగింపును నివారిం చాల్సిన ఆవశ్యకత దాని వల్ల సమాజంపై కలిగే ప్రభావం గురించి మాట్లాడారు. ఈ వాక్‌థాన్‌ను ప్రారంభించిన డాక్టర్ దివాకర్ బెండి, (వాస్కులర్ అండ్ ఎండోవాస్కులర్ సర్జన్, విశాఖపట్నం) మాట్లాడుతూ "మా ప్రభావవంతమైన వాక్‌థాన్ వాస్కులర్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందని, ఇది అవయవాల విచ్ఛేదనకు ప్రధాన కారణం అన్నారు. అంగవైకల్యం పొందిన వారిలో సగానికి పైగా మూడేళ్ళలోపు మరొక మారు అవయవ తొలగింపును ఎదుర్కొంటారని, ఐదు సంవత్సరాలలోపు 50 శాతం మరణాల రేటు కూడా జరుగుతుందన్నారు. వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియా వాస్కులర్ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో, అవయవ తొలగింపు రహిత ప్రపంచం యొక్క మా లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలకమైన మద్దతును అభినందిస్తున్నామని అన్నారు. విశాఖపట్నంతో సహా 30 నగరాల్లో నిర్వహించిన ఈ జాతీయ వాక్‌థాన్‌లో 15,000 మందికి పైగా పాల్గొన్నారు.

## స్నేహం కారణంగానే

# శాంతి మార్గం సుగమం

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: స్నేహం కారణంగానే శాంతి వర్ధిల్లుతుందని వక్తలు కొనియాడారు. వ్యక్తుల మధ్య, దేశాల మధ్య, మతాల మధ్య, కులాల మధ్య తారతమ్యం లేకుండా స్నేహాన్ని పెంచుకోవడం ద్వారా శాంతిని పెంపొంది ంపజేయడానికి మార్గం సుగమం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం 2024ను పురస్కరించుకొని స్థానిక బుల్లయ్య కళాశాలలో గల గాంధీ సెంటర్లో ఇస్కఫ్, గాంధీ సెంటర్ సంయుక్త నిర్వహణలో అంత ర్జాతీయ స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ప్రొఫెసర్ వి.బాల మోహన్ దాస్, విశాఖ జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ డాక్టర్ పీకే జోష్, కేరళ కళా సమితి అధ్యక్షులు ఉన్ని కృష్ణన్, ఉత్కల్ కళా సమితి అధ్యక్షులు జితేంద్ర నాయక్ వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని స్నేహం ప్రాముఖ్యతను గురించి వివరించారు. కార్యక్రమం ఇస్కఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు సుకుమారన్, మార్కండేయులు నిర్వహణలో జరిగింది. ఇందులో సోషల్ మీడియా చైర్మెన్ సన్ మూర్తి, ఇస్కఫ్ ప్రతి నిధులు రాం ప్రభు, అప్పలరాజు ఉప్పల, మధుమతి, సత్యవతి, సూర్య కుమారి, శ్యాంసుందర్, సిహెచ్ మధుబాబు తదిత రులు పాల్గొని ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ కట్టుకొని స్నేహ ప్రాధా న్యతను వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో ఇస్కఫ్ కల్చరల్ డెవలప్మెంట్ చేస్తున్న కృషిని గురించి వక్తలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పాటలు, పద్యాలు వినిపించారు.

# గొప్ప మానవతావాది సంజీవరావు

విశాలాంధ్ర – పెదగంట్యాడ: కీలక విషయాలలో సమయ స్ఫూర్తిగా వ్యవహరించి సమస్యను పరిష్కరించే వ్యక్తి కంచర్ల సంజీవరావు అని సౌత్ ఏసీపీ టి.త్రినాధ్ పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారంలో జీఎం (హెచ్ఆర్ ఐఆర్)గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన కంచర్ల సంజీవరావు ఆత్మీయ అభినందన సభ ఉక్కు నగరంలోని సీ భవన్‌లో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి సౌత్ ఏసీపీ త్రినాధ్ ముఖ్య అతిథిగా హాజరై మహనీయులు డా. బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్, బిర్స ముండా చిత్ర పటాలకు పూల మాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంజీవరావు ఉక్కులో ఎలాంటి క్లిష్ట సమస్యలను కూడా అవలీలగా పరిష్కారం చేసే వారని కొనియాడారు. సంజీవరావు దంపతులను పూల మాలలు, జ్ఞాపిక, శాలువాలతో ఘనంగా సత్కరించారు. వీఎస్పీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు బోండా తౌడన్న అధ్యక్షత వహించారు. తొలి పలుకులు సంఘం ప్రధాన కార్యదర్శి బయ్యే మల్లయ్య మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించగా సంజీవరావు స్టీల్‌ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ సంఘం ఓబీసీ సంఘాల బై లాస్ తయారుచేసి ఆయా సంఘాలను విజయవంతంగా ముందుకు నడిపించడం పట్ల ఆయనకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్‌లు ఎన్.బాను, ఎం.ఎస్. ప్రసాద్, టి.కె.ఎస్.ఆర్.ఠాగూర్, ఎం.మధు సూధన్‌రావు, జయ కుమార్, డా.నాగరాజు, సి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కెవిడి ప్రసాద్, మాటూరి శ్రీనివాసరావు, పరమట సత్యనారా యణ, గోసంగి బోసుబాబు, బిఎంకె నాయక్, ఎస్సీ, ఎస్టీ సంఘం ప్రతినిధులు ఎస్.సత్యనారాయణ, కె.వి.రత్నం, ఎల్వి రమణరావు, ఎస్.మోహన్ బాబు, దాసరి పుల్లారావు, పైడి కొండలరావు, ఫణీంద్ర బాబు, వేణు గోపాల్, గణేష్, అధికా రులు మనోజ్, బిరుదు గద్ద అరవింద్ కుమార్, హెంబ్రం, కృష్ణ మూర్తి, స్టీల్ ప్లాంట్ సీఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన భైరవాలయం

విశాలాంధ్ర – సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయం, క్షేత్రపాలకుడు అయిన భైరవ స్వామివారి ఆలయం భక్తులతో కిక్కిరిసి పోయింది. ఆదివారం, పుష్యమి నక్షత్రం, శ్రావణ అమావాస్య కావటంతో స్వామివారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కాలభైరవ స్వామివారికి నువ్వుల నూనెదీపం వెలిగించటం ఆచారం. స్థానికంగా ఉన్న భక్తులు కాకుండా అధికంగా నగరం, ఇతర రాష్ట్రాలు, జిల్లాల నలుమూలల నుండి భక్తులు వచ్చి ఇక్కడ భైరవ స్వామివారికి తైలాభిషేకం, పంచామృత అభిషేకాలు చేసి చివరిగా కొబ్బరి నీళ్ళతో అభిషేకించి పూలతో అలంకరించి, దూపదీప నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లిస్తే భక్తులకున్న మానసిక, ఇతి, ఆర్థిక, రాజయోగం కావాలన్న, ఎన్నికల్లో నెగ్గాలన్న, శత్రు, నరఘోష, పీడ కలలు, ప్రమాదాలు మొదలగు బాధలన్నీ తొలగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తుల రద్దీని ముందుగానే ఊహించిన ఏసీపీ అన్నేపు నరసింహ మూర్తి గోపాలపట్నం, పెందుర్తి లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైం పోలీస్ అధికారులను, సిబ్బందిని బందోబస్తు వేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. అయితే పాత అడవివరం నుండి శొంఠ్యాం వెళ్ళే ప్రధాన రహదారిలో కొంతమంది భక్తుల ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలు రోడ్డుకిరువైపుల అడ్డ దిడ్డంగా పార్క్ చేయటంతో నిత్యం ఆ మార్గంలో ప్రయాణం చేసే వాహన చోదకులు, భారీ వాహనాలు కొంత ఇబ్బందిని ఎదుర్కొన్నారు.

## డిసెంబర్‌లో భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల శత వసంతాల వేడుకలు

విశాలాంధ్ర – భీమిలి: డిసెంబర్ 13, 14, 15 తేదీల్లో భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతవసంతాల వేడుకలు నిర్వహిస్తామని పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు గాదు అప్పలనాయుడు తెలిపారు. ఆదివారం భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యను అభ్యసించిన వారు దేశంలో ఉన్నత స్థాయిలో ఉన్నారని, చాలామంది విదేశాల్లో స్థిరపడ్డారని వారందరికీ ఆహ్వానం పంపుతామని, డిసెంబర్ 15న జరిగే ముగింపు కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌ను ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తామని అన్నారు. ఉపాధ్యక్షులు మైలపల్లి షణ్ముఖరావు మాట్లాడుతూ ఈ వేడుకలకు సంబంధించి పలు కమిటీలు ఏర్పాటు చేసామని, పాఠశాల వైభవం తెలిసేలా భీమిలి అంతా మూడు రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తామని అన్నారు. ఎంవి పార్వతీశం మాట్లాడుతూ భీమిలి ప్రజలను కలుపుకుని ఈ వేడుకలు విజయవంతం చేయాలని అన్నారు. కంటుభుక్త ముత్యాలరావు మాట్లాడుతూ ఈ శతవసంతాల వేడుకల కార్యవర్గంలో భాగస్వాములుగా ఉన్నందుకు గర్వపడుతున్నామని అన్నారు. కార్యదర్శి మైలపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ సభ్యుల అభిప్రాయాలు గౌరవిస్తూ క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకుని వేడుకలు విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు అందరూ స్నేహితులు దినోత్సవం సంద ర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శతవసంతాల వేడుకలకు అధ్యక్షులు గాదు అప్పలనాయుడు రూ.1,00,00/-, జాయింట్ సెక్రటరీ చౌదరి సత్యరాజు రూ.20, 000, ఉపాధ్యక్షులు ఎంవి పార్వతీశం రూ10,000/-, రాజేటి బసవ కృష్ణ మూర్తి రూ10,000 /- విరాళాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పూసర్ల శ్రీని వాస్, జాయింట్ సెక్రటరీ టి.భీమారావు, మీసాల మహిధర్, ముమ్ముడిసెట్టి సత్యా నందం, విహెచ్ చిన సూర్యనారాయణ, డి.రమేష్, అత్తిలి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# తారురోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర – పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు పాపయ్యరాజుపాలెం బి.ఆర్.టి.ఎస్ రోడ్డు నుండి గొల్లవిల్లివానిపాలెం వరకు 105 లక్షలు రూపాయలు జీవీఎంసీ నిధులతో జరుగుతున్న తారురోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు ఆదివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులు క్రమ పద్ధతిలో చెయ్యాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డు పనులు వేగవంతం చేసి అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్లు రాజా, వీరభద్ర, నాయకులు రోమాల నూకరాజు, ఆకుల చెల్లారావు, అంగటి సూరిబాబు, అత్తిలి నాగేంద్ర కుమార్, పిడిపి ప్రసాద్, బల్లంకి శివ, సంజీవ్, రోమాల బంగార్రాజు, ఉమా మహేశ్వరరావు, చిన్నం నాయుడు, కృష్ణమూర్తి, సంగమేశ్వర రావు, కెవిఆర్.లక్ష్మి, ప్రసన్నలక్ష్మి, భవాని, ఆర్.సూరిబాబు, దలాయి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన జోగ ముత్యాలు

విశాలాంధ్ర – ఆనందపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విశాఖ జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి జోగ ముత్యాలు మంగళగిరి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశాఖ నియోజక వర్గాలలో ఉన్న బీసీల సమస్యల మీద ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో బీసీలపై జరిగిన దాడులను వివరించి వారికి న్యాయం చేయాలని కోరారు. అలాగే నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ముఖ్య స్థానం కల్పించాలని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాల మీద పూర్తి దర్యాప్తు జరిపి విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో సమస్యలపై గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ఫిర్యాదుదారుల నుండి అర్జీలు స్వీకరించాలని, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అవకాశం మేర గ్రీవెన్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారని అన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధులకు హోమియో వైద్యం మేలు

### మెడికల్ క్యాంపులో డాక్టర్ సుధీర్

విశాలాంధ్ర – పీఎం పాలెం: తరుణ హోమియో ద్వారా దీర్ఘకాల వ్యాధులు నయం అవుతాయని, దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు హోమియో కేర్ మందుల ద్వారా ఎంతో లబ్ధి చేకూరుతుందని డాక్టర్ సుధీర్ తెలిపారు. ఆదివారం మధురవాడ ప్రాంతంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో సుధీర్ ఆయన టీం ఎంతోమంది రోగులకు హోమియోపతి సలహాలతో కూడిన వైద్య సేవలను అందించారు. హోమియోపతి జీన్స్ ద్వారా పొందిన దీర్ఘ కాలిక పీడితులను పరిగణలోకి తీసుకొని మీయా స్మాటిక్ చికిత్స ద్వారా ఈ రుగ్మతలను నయం చేస్తుందని నిపుణులు తెలిపారు. మానసిక, శారీరక సమస్యలతో పాటు తరుణ హోమియో ద్వారా సేవలందిస్తున్నట్లు తెలిపారు.

## నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలిలో విశాఖపట్నం స్థానిక సంస్థల నియోజకవర్గం ఉపఎన్నిక నిర్వహణ కోసం భారత ఎన్నికల కమిషన్ షెడ్యూల్‌ను ప్రకటించినదని, సదరు షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు చేసినట్టు జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ తెలిపారు. సదరు ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ప్రతి సోమవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం వచ్చేనెల 6వ తేదీ వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లోనూ, జోనల్ కార్యాలయాల నందు నిర్వహించబడదని, కావున ఈ విషయమును ప్రజలు, అధికారులు గమనించాలని కోరారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం

విశాలాంధ్ర – గోపాలపట్నం: గోపాలపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84 సంవత్సరంలో టెన్త్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవం సందర్భంగా చదువుకున్న పాఠశాలలోనే కలుసుకొని ఒకరికి ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ బ్యాచ్‌కి చెందిన స్థానిక ఎమ్మెల్యే గణబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలా రోజులకు బ్యాచ్ అందరితో గడపడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మన బ్యాచ్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో ఇలాగే అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగాలని అన్నారు. ఈ బ్యాచ్‌కు చెందిన నందవరపు సోములు మాట్లా డుతూ మిత్రుల సహాయ సహకా రాలతో అనాధ, దివ్యాంగుల ఆశ్రమాలకు పలుమార్లు రేషన్ అందించడం అలాగే పేదలకు, వృద్ధులకు, దివ్యాంగులకు వస్త్రాలు పంపిణీ చేయడం, వీటితో పాటు సామాజిక హిత కార్యక్రమాలైన మొక్కలు పంపిణీ కార్యక్రమం, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో బండారు త్రినాథ్, మజ్జూరి శ్రీనివాసరావు, కె.వి.బాలసుబ్రమణ్యం, బాబ్జి, బైరి రామారావు, పీల శ్రీనివాసరావు, ప్రకాష్, నరేంద్ర, శ్రీకాంత్, వీర్రాజు, దాడి దుర్గాప్రసాద్, లాజరస్, అప్పలరాజు, లోకనాథ్, కంపర శంకరరావు, కొండేటి శ్రీనివా సరావు, వెంకీ, వెంకటరమణ, మధు, కంపర అప్పారావు, నాగలక్ష్మి, ప్రేమ, కృష్ణవేణి, రాధా కాశీరావు, కేపీ రాజు, ఎం.జై కుమార్ పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌తో పి.జి.ఆర్.ఎస్. రద్దు

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: శాసన మండలిలో విశాఖపట్నం స్థానిక సంస్థల నియోజకవర్గం ఉపఎన్నిక కోసం షెడ్యూల్ ప్రకటించడం వలన పి.జి.ఆర్.ఎస్ నిర్వహణ జరగదని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమావళి వచ్చే నెల 6వ తేదీ వరకు అమలులో ఉంటుందని పేర్కొన్నారు. సదరు ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు సెప్టెంబర్ ఆరవ తేదీ వరకు ప్రతి సోమవారం కలెక్టర్ వారి కార్యాలయం జరిగే "ప్రజాఫిర్యాదుల పరిష్కార (పి.జి.ఆర్.ఎస్)" కార్యక్రమం నిర్వహించబడదని తెలియజేసారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత యథావిధిగా జరుగుతుందన్నారు.

## గంభీరం రిజర్వాయర్‌లో పడి గీతం విద్యార్థి మృతి

విశాలాంధ్ర – ఆనందపురం: ఆనందపురం మండలం గంభీరం రిజర్వాయర్లో గీతం కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న డి.నిరంజన్ (20) కాలుజారి పడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే ఆదివారం సెలవు దినం కావడంతో ఐదుగురు విద్యార్థులు సరదాగా వచ్చారు. వీరిలో నిరంజన్ అనే విద్యార్థి నీటిలో పడి పోయాడు. తోటి స్నేహితులు కాపాడడానికి ప్రయత్నించినా ఫలితం లభించలేదు. స్థానిక పోలీసులకు చిట్టి వలస ఫైర్ కంట్రోల్ రూమ్‌కి సమాచారం అందించడంతో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సీఐ టీవీ తిరుపతిరావు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు. నిరంజన్ మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ మేరకు పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు ఆనందపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టీవీ తిరుపతిరావు దర్యాప్తు చేస్తున్నారు.